## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:68 | బుధవారం,అక్టోబర్ 01, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

**శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి**

**ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి**



ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే.

2లో

# వినూత్న నిరసన..

**కాంగ్రెస్ 'బాకీ కార్డు' విడుదల చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు**




రోడ్లు వేయకుండా ఫ్యూచర్‌సిటీకి ఆరులేన్ల రహదారికి శంకుస్థాపన చేయటం విడ్డూరంగా ఉందని మాజీమంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరుగ్యారంటీలకు టాటా చెప్పిన రేవంత్‌రెడ్డి విలువైన భూములను విక్రయిస్తూ లంకె బిందెల వేట సాగిస్తున్నారని విమర్శించారు. మార్పు.. మార్పు అంటూ రాష్ట్ర ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు.

2లో

# ఆంధ్రప్రదేశ్‌కు పూర్వోదయ నిధులివ్వండి

- కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి
- వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి నిధులే కీలకం
- ఢిల్లీలో నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ
- పూర్వోదయ పథకంలో ఏపీని ఎంపిక చేసిన నేపథ్యంలో విజ్ఞప్తి
- రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ ఉత్పత్తులు



- కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ ప్రోత్సాహానికి ప్రణాళికలు
- ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం కోరిక
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తోనూ భేటీ పోలవరం పనుల పురోగతిని వివరించిన చంద్రబాబు

2లో

# అయ్యప్ప భక్తులకు శుభవార్త

- శబరిమల ప్రసాదాలు ఆన్‌లైన్‌లో బుకింగ్
- త్వరలో ప్రారంభం కానున్న ఆన్‌లైన్ సదుపాయం
- ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు నిర్ణయం
- మండల దీక్ష సమయంలో నేరుగా వెళ్లలేని వారికి ఉపశమనం
- నూతన కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ ద్వారా అమలు
- శబరిమలతో పాటు 1252 ఆలయాల ప్రసాదాలు కూడా బుక్ చేసుకోవచ్చు



శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు శుభవార్త. ఆన్‌లైన్ ద్వారా ప్రసాదాలు బుక్ చేసుకునే సౌకర్యం అతి త్వరలో ప్రారంభం కానుంది. శబరిమల వంటి ప్రసిద్ధ దేవాలయం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా కార్తీక మాసం, మండల దీక్ష సమయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అయితే, శబరిమల ఆలయానికి నేరుగా వెళ్లలేని భక్తుల కోసం ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు శుభవార్త చెప్పింది. త్వరలో ఆన్‌లైన్‌లో ప్రసాదం బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. భక్తులు తమ ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా స్వామివారి ప్రసాదాలు బుక్ చేసుకునే సదుపాయాన్ని మరో నెలలో ప్రారంభించనుంది. ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు నూతనంగా కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ ద్వారా దీనిని అందుబాటులోకి తెస్తోంది. ఈ కొత్త సదుపాయంతో శబరిమల ఆలయంతో పాటు, ట్రావెన్కోర్ దేవస్వం పరిధిలోని 1252 ఆలయాల ప్రసాదాలు కూడా భక్తులు ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి నుంచే బుక్ చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ముఖ్యంగా శబరిమల వంటి రద్దీగా ఉండే ఆలయాలకు నేరుగా వెళ్లలేని భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు తెలిపారు.

# లక్ష నోట్ పుస్తకాలు విరాళం

- విద్యార్థి మిత్ర కిట్‌కు కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ చేయూత
- రూ.40 లక్షల విలువైన నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేత
- పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నారా లోకేష్
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రయోజనం
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర




2లో

# బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు

- వైసీపి వ్యవహార శైలి నేతి బీరకాయలో నెయ్యి లాంటిది
- అగ్రవర్ణాలకు మాత్రమే కీలక పదవులు, ఛైర్మన్ పోస్టులు



- చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయకుండా అడ్డుకున్న వైసీపి
- బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు
- వైసీపికి 11 సీట్లతో ప్రజల తీర్పు స్పష్టం

2లో

# నా మీద ద్వేషం ఉంటే.. నాపై చూపండి

- నేను ఇల్లు, ఆఫీసులోనే ఉంటా.. ప్రభుత్వం మీద కాబట్టి ఏమైనా చేసుకోండి
- కరూర్ ఘటన జరగడం వెనుక మాకు ఏదో అనుమానం కలుగుతోంది
- త్వరలోనే కరూర్ ప్రాంతానికి వచ్చి వారిని పరామర్శిస్తా
- స్వీయ వీడియో సందేశాన్ని విడుదల చేసిన టీవీకే పార్టీ చీఫ్ విజయ్

2లో



# టాలీవుడ్ ప్రముఖులతో సీపీ భేటీ

- పైరసీ ముఠాలు ఎలా పనిచేస్తాయో సినీ ప్రముఖులకు వివరించిన సీపీ
- హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్ బయట రావడం తెలుసుకుని ఆశ్చర్యపోయిన హీరోలు
- ఐబొమ్మ నిర్వాహకులకు పోలీస్ కమీషనర్ హెచ్చరిక

సైబర్ క్రైమ్ పోలీసులు తాజాగా సినిమాల పైరసీకి పాల్పడే పెద్ద గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ముఠా సభ్యులు.. తెలుగు సినిమాలను మాత్రమే కాక.. ఇతర భాషల చిత్రాలను కూడా పైరసీ చేసి.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.

2లో




# సూర్యప్రభపై బద్రి నారాయణుడిగా దర్శనం

- గోవిందా నామస్మరణతో మారుమోగిన మాడవీధులు
- భక్తజన బృందాలు కోలాటాల నడుమ కోలాహలంగా స్వామివారి వాహన సేవ
- రాత్రి శ్రీవారు చంద్రప్రభ వాహనసేవపై దర్శనమిచ్చిన మలయప్ప
- బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు వైభవంగా స్వామివారి రథోత్సవం

2లో



# సూర్యప్రభపై బద్రి నారాయణుడిగా దర్శనం

**మొదటి పేజీ తరువాయి**





తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 7వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయించే సూర్యుడిలా ప్రకాశిస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తిరుమాడ వీధుల్లోకి తరలివచ్చారు. గోవిందా నామస్మరణతో మాడవీధులు మారుమోగాయి. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీవారికి ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి శ్రీవారు చంద్రప్రభ వాహనసేవపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల కారణంగా తిరుమలలో భక్త జన సందోహం కొనసాగుతోంది.

**సూర్యప్రభ వాహనం - ఆయురారోగ్యప్రాప్తి :**
సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనేది భక్తుల నమ్మకం. ఈ వాహన సేవలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేడు శ్రీవారి రథోత్సవం :**
బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 గంటలకు స్వామివారి రథోత్సవం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు అశ్వ వాహన సేవ నిర్వహిస్తారు. గురువారం ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుండి 10 గంటల వరకు ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయి.

# నా మీద ద్వేషం ఉంటే.. నాపై చూపండి

**మొదటి పేజీ తరువాయి**

ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ చీఫ్ విజయ్ నిర్వహించిన ప్రచార సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో 41 మంది అభిమానులు, కార్యకర్తలు ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది. కరూర్ విషాదంపై విజయ్ భావోద్వేగంగా స్పందించారు. "నా జీవితంలో ఇంత బాధాకరమైన పరిస్థితిని నేను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ముక్కలైంది," అని ఆయన కన్నీటితో కూడిన సందేశాన్ని పంపారు.

**విజయ్ స్వీయ వీడియో విడుదల**
ఇప్పుడు మరోసారి విజయ్ స్వీయ వీడియో ద్వారా బయటికి వచ్చారు. జరిగిన ఘటన గురించి.. ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానాల గురించి.. తాను ఎదుర్కొంటున్న ఒత్తిడి గురించి విజయ్ కీలక విషయాలను వెల్లడించారు. "నాపై తమిళ ప్రజలు చూపించే ప్రేమ గొప్పగా ఉంటుంది. ఆ ప్రేమకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. అందువల్లే నేను చేస్తున్న యాత్రలో ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తుంటారు. ఆ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గను. ఆ ఆలోచన నా మనసులో స్థిరంగా ఉంటుంది. అందువల్లే రాజకీయపరమైన అంశాలను కూడా పక్కనపెట్టి.. ప్రజలకు భద్రతాపరంగా మెరుగ్గా ఉండే ప్రాంతాలను మాత్రమే మేము యాత్రకు ఎంచుకున్నాం. చనిపోయిన వారి కుటుంబాలకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. త్వరలోనే కరూర్ ప్రాంతానికి వచ్చి వారిని పరామర్శిస్తానని విజయ్ వ్యాఖ్యానించారు.

**ముఖ్యమంత్రి కి సవాల్**
విజయ్ తన స్వీయ వీడియోలో ముఖ్యమంత్రి స్టాలిన్ కు నేరుగా సవాల్ చేశారు." సీఎం గారు మీకు నా మీద వ్యక్తిగత ద్వేషం ఉంటే ప్రతికారం తీర్చుకోండి. ఇంకా ఏదైనా సమస్య ఉంటే నాపై దానిని చూపించండి. అంతే తప్ప నా సహచరులను టచ్ చేయొద్దు. నేను ఇల్లు లేదా ఆఫీసులోనే ఉంటాను. ప్రభుత్వం మీది కాబట్టి ఏమైనా చేసుకోండి. నాకు కేటాయించిన స్థలంలోనే కేవలం లైట్ కింద మాట్లాడాను. అది నా తప్పు ఎలా అవుతుంది. నా పార్టీ నిర్వాహకులు, ఇతర సభ్యులు, సోషల్ మీడియాను పర్యవేక్షించే వ్యక్తులపై పోలీసులు ఎఫ్ఐఆర్లు నమోదు చేసి అరెస్టులు చేయడం సరికాదని" విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు..

**నేను కూడా చాలా బాధపడ్డాను**
నేను కూడా ఆ సమయంలో బాధపడ్డాను. కన్నీరు పెట్టాను. ఒకవేళ నేను గనుక అక్కడే ఉండి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది.. అందువల్లే నేను అక్కడి నుంచి మౌనంగా వెళ్లాల్సి వచ్చింది. నేను దాదాపు 5 జిల్లాలలో ప్రచారం చేశాను. ఏ జిల్లాలో కూడా ఇలాంటి ఘటన జరగలేదు. కానీ ఇక్కడ మాత్రమే ఎలా జరిగింది. అలా జరగడం వెనుక మాకు ఏదో అనుమానం కలుగుతోంది.. ప్రజలంతా చూస్తున్నారు.. జరిగిన దానిని గమనిస్తున్నారు.. కరూర్ ప్రజలతో నేను నిజాలు మాట్లాడినప్పుడు.. వాటిని వెల్లడించడానికి ముందుకు వచ్చినప్పుడు.. దేవుడే నాకు శక్తి ఇచ్చినట్టు అనిపిస్తోంది. అన్ని నిజాలు త్వరలోనే బయటికి వస్తాయని విజయ్ పేర్కొన్నారు.

# భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రం

**మొదటి పేజీ తరువాయి**

2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయడం ప్రారంభిస్తుందని, ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటామని సీఎం తెలిపారు. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోందని, పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలో 500 గిగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశిస్తే, అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నామన్నారు. సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్



ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టామని, తద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తామని వివరించారు.



తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నామని, అడ్వాన్స్‌డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తామని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని, అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడంలో తమకు ట్రాక్ రికార్డు ఉందని, ఐటీ రంగంతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చామని గుర్తు చేశారు. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

# ఆంధ్రప్రదేశ్‌కు పూర్వోదయ నిధులివ్వండి

**మొదటి పేజీ తరువాయి**

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం, ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్,



జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్‌మెంట్కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కోరారు.

అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ÷నైల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# వినూత్న నిరసన..

## కాంగ్రెస్ 'బాకీ కార్డు' విడుదల చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు

**మొదటిపేజీ తరువాయి**

సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన అనంతరం ఆయన ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలవుతున్నా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మాటిమాటికీ మహిళలను కోటీశ్వరులను చేస్తానంటూ మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోని వర్గమంటూ లేదని విమర్శించారు. తెలంగాణలో ఆరుగ్యారంటీలు అమలు చేస్తున్నామంటూ బిహార్ ప్రజలను కూడా రాహుల్‌గాంధీ మోసం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతీరైతుకు రూ.75 వేలు, ప్రతీ మహిళకు రూ.44 వేలు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు.

అధికారంలోకి వచ్చి 22 నెలలువుతున్నా ఒక్క హామీని నెరవేర్చలేదని, అదే విషయాన్ని కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ఎండగడతామన్నారు. రానున్న రోజుల్లో ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పార్టీకి ఉరితాడు కాబోతుందన్నారు. ఇందుకోసం భారాస నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని, పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ప్రతీఇంటికీ ఈ కార్డును అందజేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలన్నారు. కార్డుపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. ఒక్కొక్కరికీ ఎంత బాకీ పడ్డారో ఇచ్చాకే కాంగ్రెస్ నాయకులు ఓట్లడగాలన్నారు.

# టాలీవుడ్ ప్రముఖులతో సీపీ భేటీ

**మొదటిపేజీ తరువాయి**

సైబర్ క్రైమ్ పోలీసులు తాజాగా సినిమాల పైరసీకి పాల్పడే పెద్ద గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ముఠా సభ్యులు.. తెలుగు సినిమాలను మాత్రమే కాక.. ఇతర భాషల చిత్రాలను కూడా పైరసీ చేసి.. భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ముఠా వల్ల తెలుగు మూవీ ఇండస్ట్రీకి సుమారుగా రూ.3,700 కోట్ల నష్టం వచ్చిందని పోలీసులు తెలిపారు. దీంతో ఐబొమ్మ నిర్వాహకులకు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. అలానే ఈ పైరసీ వెనుక బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, హ్యాకర్ల పాత్ర ఉందని ఈ సమావేశంలో పాల్గొన్న సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, దిల్ రాజు, నాని, రామ్, నాగచైతన్యలకు వివరించారు. అయితే సీవీ ఆనంద్ గతంలో కూడా ఐబొమ్మ వెబ్‌సైట్‌కు వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పోలీసులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాలు ఎలా పనిచేస్తాయో సినీ ప్రముఖులకు వివరించారు. సినిమాలు థియేటర్లలో విడుదల కాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని సెలబ్రిటీలు ఆశ్చర్యపోయారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. 'త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం. ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను సైతం అరెస్ట్ చేస్తాం' అని తెలిపారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే అసలు వ్యక్తి ఎవరన్నది మాత్రం ఇంకా తెలియరాలేదట.

# లక్ష నోట్ పుస్తకాలు విరాళం

**మొదటి పేజీ తరువాయి**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పథకానికి సహకారంగా హైదరాబాద్‌కు చెందిన కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఈ సంస్థ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులను విరాళంగా అందించింది. వీటి విలువ సుమారు రూ.40 లక్షలు ఉంటుందని అంచనా.




ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేయనున్నారు. ఈ విరాళం పంపిణీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నోట్ పుస్తకాలు ఉన్న ట్రక్‌ను జెండా ఊపి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) బీద రవిచంద్ర యాదవ్, కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) కేఎల్ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ కే.ప్రీతమ్ రెడ్డి, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ విరాళం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కేఎల్ఎస్ఆర్ సంస్థ అందించిన ఈ సహకారాన్ని అభినందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

# బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు

**మొదటి పేజీ తరువాయి**

బడుగుల వంచనలో జగన్ మహాఘనుడు అని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతి బీరకాయలో నెయ్యి ఎలా ఉంటుందో అన్నదే వైసీపీ వ్యవహార శైలిలా ఉందని కొలిచారు. "నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ" అని చెప్పుకునే వర్గాలపై జగన్ చూపే ప్రేమ కూడా అదే రకంగా ఉంటుందని వ్యాఖ్యానించారు.
ఒక బీసీ నాయకుడు చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయాల్సి ఉన్నా వైసీపీ అడ్డుకొని ఉండటం బీసీల పట్ల వారి ప్రేమ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుందని అన్నారు. జగన్ పాలనలో ప్రభుత్వంలోని అన్ని ముఖ్య పదవులన్నీ, చైర్మన్ పోస్టులు, ముఖ్య సలహాదారుల పదవులు ఏకపక్షంగా అగ్రవర్ణాలకు, వారి సొంత సామాజిక వర్గానికి మాత్రమే ఇచ్చారన్నారు. ప్రజలు ఈ విషయాలను మర్చిపోలేదని, చంద్రయ్య కుటుంబానికి ఒక మంచి పరిష్కారం రావాలనే సందర్భంలో ఎందుకు అడ్డుకుంటుందో వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, వారి సామాజిక గౌరవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు పరిశీలించాలన్నారు. వైన్ షాప్స్, మద్యం దుకాణాల్లో గౌడ కులస్తులకు కోసం 10 శాతం రిజర్వేషన్లు కల్పించి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది, గౌడ సోదరుల ఆర్థిక స్థితిని బలోపేతానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక సహాయం పెంచడం, గౌరవ వేతనాల్ని పెంచడం, హ్యాండ్లూమ్‌కి విద్యుత్ యూనిట్లు మంజూరు చేయడం, నేతన్నలకు సంవత్సరానికి ఆర్థిక సహాయం వంటి అనేక సంక్షేమ చర్యలు చేపట్టిందని, ఇవన్నీ బలహీన వర్గాల సంక్షేమానికి తీసుకొచ్చిన సూచనలేనని ఆయన స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు ఉద్యోగాల పెంపు, డిఎస్సీ మాదిరిగా 16,500 మందిని నియమించడం, పోలీస్, హెల్త్ డిపార్ట్మెంట్లలో వేలాది ఉద్యోగాల కల్పన వంటివి చేపట్టామని గుర్తుచేశారు.
చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలన్నప్పుడు ఎందుకు ఆపేస్తున్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ స్థాయిలో పలుమార్లు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం సమకూర్చిన విషయాలను గుర్తు చేశారు, అదే తత్వాన్ని ఇక్కడ కూడా పాటించాలన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల వేలాది మంది రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరం అయ్యారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో జరిగిన దాడులు, బలహీన వర్గాలపై అవమానాల సంఘటనలు ప్రజలు చూడలేదా, అన్నీ గమనించారు కాబట్టే వైసీపీకి అంతకుముందు ఎన్నికల్లో 151 సీట్ల అత్యధిక మెజార్టీతో ప్రజలే 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నాయకులు గ్రహించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలను రక్షించేందుకు, శిక్ష విధించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 30:**
(కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో మంగళవారం రోజు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడుతల సతీష్ కుమార్ 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కోహెడ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నివాసంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు తినిపించుకుని ఆనందాన్ని, సంతోషాన్ని పంచుకున్నారు. సతీష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ, ఆయనకు



అనుకూలముగా నినాదాలు చేశారు. వివిధ కార్యక్రమాల వల్ల ఆయన స్వయంగా హాజరు కాలేకపోయినా కార్యకర్తలు ఆయన ఇంటికి పెద్ద సంఖ్యలో చేరి జన్మదిన వేడుకల్ని జరుపుకోన్నారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ ఆదేశాల మేరకు రాబోయే జడ్పిటిసి ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల గురించి గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మండలంలో పార్టీ జెండా ఎగరవేయాలని, అందుకు కార్యకర్తలు కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మండల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ మాజీ రైతు బంధు చైర్మన్లు డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మండల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాజీ సర్పంచ్ రుద్ర రామ్ కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ..

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 30**
కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్లో మాజీ సర్పంచ్ రుద్ర రాము తండ్రి రుద్ర విశ్వనాథం ఇటీవల మృతి చెందగా, రాము తో పాటు వారి కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. వారింటికి వెళ్లి పరామర్శించారు. విశ్వనాథం చిత్రపటం వద్ద రాజేందర్ రావు నివాళులర్పించారు. రుద్ర విశ్వనాథం మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. విశ్వనాథం మృతికి రాజేందర్ రావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.



# ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి.

- టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ.



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 30**
సర్వీస్ లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులను టెట్ నుంచి కేంద్రం ప్రభుత్వం చొరవ తీసుకొని మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఇటీవల సుప్రీం కోర్టు ద్వారా సర్వీస్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు టెట్ పాస్ ఐ ఉండాలనే నిబంధనను సుప్రీం పునరాలోచన చేయాలని , ఉపాధ్యాయుడు పుస్తకాలతో కుస్తీలు పట్టడం కష్టం అవుతుందన్నారు, టెట్ ఎప్పుడైతే అమలైందో దానికంటే ముందు సర్వీస్ లో వచ్చిన వారందరికీ మినహాయించాలని అన్నారు. ఒకవేళ నిబంధనను ఖచ్చితంగా పాటించాలంటే రాష్ట్ర విద్యాశాఖ ద్వారా ఒక స్పేసియల్ టెట్ పేపర్ సునాయాసంగా పద్ధతి ప్రకారం నిర్వహించినా ఉపాధ్యాయులకు కొంత వరకు ఉపసమనం లభిస్తుందన్నారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు టెట్ అనే అంశంపై గందరగోళం పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నా నేపథ్యంలో ప్రభుత్వం ఒక నిర్ణయాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు.

# పెద్దెముల్ సొసైటీ 49 వ సర్వసభ్య సమావేశం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (సెప్టెంబర్ 30)**
పెద్దెముల్ రైతు సేవా సహకార సంఘం 49 వ సర్వ సభ్య సమావేశాన్ని మంగళవారం నాడు సొసైటీ వద్ద చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అద్యక్షతన నిర్వహించారు.సొసైటీ మేనేజర్ మురళి గౌడ్ 2024-2025,ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను రైతులందరి సమక్షములో చదివి వినిపించారు.2024 - 2025 కి సంబందిచిన స్వల్పకాలిక రుణాలు పంట అప్పులు మద్యకాలిక అప్పులు,చిన్న వ్యాపార రుణాలు వాటన్నింటి వద్ద కలిపి 15 కోట్ల 33 లక్షల 7 వేల రూపాయల రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.రుణ మాఫిలో భగంగా కట్ ఆఫ్ తెది లోపు 516 మంది రైతులు అర్హులుగా నిర్ణయించారు.అందులో 377 మంది రైతులకు 3కోట్ల 33 లక్షల 79 వేల యాబై



మూడు రూపాయిల రుణ మాఫీ అయ్యిందని తెలిపారు.మిగిలిన 139 మంది రైతుల రుణ మాఫీ రావాల్సి ఉందన్నారు.2025 -2026 ఆర్తిక సంవత్సరానికి సంబందించిన జమ, ఖర్చులు 1 కోటి 6 లక్షల 92 వేల రూపాయలుగా పేర్కొన్నారు.ఎస్బిఐ ఎసిబి మేనేజర్ సంగారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ సకలంలో రుణాలు చెల్లి%శీ%చి సంఘం అభివృద్ధి తోడ్పడి కొత్త రుణాలని పొందాలని సూచించారు.దీర్ఘకాలిక రుణాలకు వడ్డీలో 25 % రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు.అసైన్‌మెంట్ భూములకు సంబంధించి రుణాలను ఎస్‌బిఐ ఏసీబీ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాల రైతులకు రుణాలు తమ బ్యాంక్ లో ఇస్తున్నట్లు తెలిపారు.సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఉన్నందున రైతులు సొసైటీ సిబ్బందికి సహకరించాలని కోరారు.సొసైటీలో నానో యూరియా అందుబాటులో ఉన్నట్లు తేలిపారు. యూరియా కోసం రైతులు తప్పనిసరిగా పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని యూరియాను తీసుకెళ్లాలని సూచించారు.ఒక్కొక్క పట్టాదార్ పాస్ బుక్ రైతులు 2 బస్తాల యూరియా ఇస్తామని తేలిపారు.రైతులందరు సకాలంలో రుణాలు రెనువల్ చేసుకోవాలని సూచించారు.రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధి కి తోడ్పాటును అందించాలన్నారు.మన సహకార సంఘం లాభాల్లో ఉందని తెలిపారు.రైతుల కోరిక మేరకు యూరియా పంపిణి ని ఆయా క్లస్టర్ లల్లో పంపిణి విషయమై వ్యవసాయ అధికారులతో మాట్లాడి వారి నిర్ణయం మేరకు పంపిణి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు రవిశంకర్, దస్తప్ప, గోపాల్, రైతులు కిషన్ రావు,ఉపేందర్,ప్రకాశం, సొసైటీ సిబ్బంధి ప్రవీణ్, ఫయాజ్,పెంటయ్య పలు గ్రామల రైతులు పాల్గొన్నారు.

# హుస్నాబాదులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**జన సముద్రం న్యూస్, కోహెడ, సెప్టెంబర్ 30: (కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సద్దుల బతకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తీరక్క పూలతో బతుకమ్మలను మహిళలు అత్యంత సుందరంగా పెద్దవిగా పేర్చేందుకు పోటీపడ్డారు. ఉదయమునంటే పూలను సేకరించి బతకమ్మలను పేర్చారు. పసుపు గౌరమ్మను చేసి బతకమ్మలపై ఉంచి తొలుత ఇంట్లో పూజాధికారులు నిర్వహించారు. పలు రకాల వంటకాలతో నివేదనలు గావించారు. సాయంత్రం వేళలో ముఖ్య కూడళ్ళ వద్ద బతకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలతో లయబద్ధంగా మహిళలు ఆటపాటలతో గడిపారు. స్థానిక ఎల్లమ్మ చెరువు వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో చేరి బతకమ్మలను ఒకచోట పెట్టి బతకమ్మ బతకమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా పాటలు పాడుతూ ఆనంద ఉత్సవాల మధ్య గడిపారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ, బలహీనవర్గాల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సవాలకు హాజరయ్యారు. మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ బతకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో ప్రశాంతంగానూ ఘనంగా ఉత్సవాలు జరిగేలా పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలను చేపట్టారు.





# గంగారం జడ్పీటీసీ రేసులో యంగ్ డైనమిక్ లీడర్ జాడి వెంకటేశ్వర్లు

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30**
గంగారం.గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కండువా నీడలోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ ప్రతి కార్యకర్తను సమన్వయం చేస్తూ పార్టీకి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఏజెన్సీ మండలం అయిన గంగారం లో పార్టీ బలోపేతానికి తనదైన ముద్ర వేసుకున్న జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ లో తన ప్రస్తానం 1999లో దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు 1999నుండి 2004 కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యునీగా ఎనలేని సేవలు అందించారు. 2005లో ఉమ్మడి కొత్తగూడా మండల పార్టీ కమిటీ సభ్యులు గా ఎన్నికై మండలంలో చురుకైన పాత్ర పోషించారు.2009 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోడెం వీరయ్య గెలుపు కోసం పని చేశారు.2009లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ గా పని చేశారు 2012నుండి 2014 సం.రంలో మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా పని చేస్తూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి అందించిన నాయకుడు 2018లో మంత్రి వర్యులు సీతక్క గెలుపులో గంగారం మండలం లో కీలక పాత్ర



పోషించారు 2019మే నెల నుండి గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.2019లో టీఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్నపటికీ అప్పుడు జరిగిన స్థానిక ఎన్నికల్లో మండల జడ్పీటీసీ 2 ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించుకున్న అనుభవం ఉన్న నాయకుడు 2019నుండి ఇప్పటి వరకు 2025 మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కొనసాగుతున్నారు.2023 మంత్రి వర్యులు సీతక్క గెలుపులో గంగారం మండల అధ్యక్షులు గా కీలక పాత్ర పోషించారు 2024 ఎంపీ ఎలక్షన్స్ లో బలరాం నాయక్ కు మండలంలో మెజార్టీ అందించిన నాయకుడు.మండల అభివృద్ధి కి నిత్యం ఏదో ఒక అభివృధి పనులు చేపిస్తూ మండల అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు మంత్రి వర్యులు సీతక్క కు నమ్మిన బంటు పార్టీ కార్యక్రమాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మండలంలోని పార్టీ నాయకులను ప్రజా ప్రతినిధులను ప్రజా సంఘాలను ప్రతి ఒక్కరికీ సమన్వయంతో మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిపత్యాన్ని గత సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి వర్యులు సీతక్క కు అందించిన నాయకుడు ఇంతకు మించి ఓ లీడర్ కు కావలసిన లక్షణాలు ఏముంటాయి.గంగారం మండల జడ్పీటీసీ అభ్యర్థి జనరల్ రావడంతో మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలందరూ మా నాయకుడు కాబోయే జడ్పీటీసీ జాడి వెంకటేశ్వర్లు అంటూ నినాదాలతో గంగారం మండలం లో మారుమోగుతున్నారూ.

# కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా బతుకమ్మ ఉత్సవాలు

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అక్టోబర్ 1**
కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద సోమవారం రాత్రి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆద్వర్యంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిధిగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ శ్రీ అరేకపూడి గాంధీ హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ ఆల్విన్ కాలనీ డివిజన్ ఆడపడుచులందరు బతుకమ్మ ఆడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు విచ్చేసి బతుకమ్మ ఆడిన మహిళలందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. డివిజన్ ప్రలందరికి బతుకమ్మ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మోగిన స్థానిక సంస్థల నగారా....ఆశావాహల్లో మొదలైన సందడి

**జనసముద్రం న్యూస్ ,కోహెడ సెప్టెంబర్ 30:**
(కోహెడ ప్రసాదరావు) స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో ఆశావాహల్లో సందడి మొదలైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్ జారీ చేయడంతో గ్రామాల్లో సందడి మొదలైంది. రిజర్వేషన్ల విధానాన్ని స్పష్టం చేయడంతో ఎన్నికల్లో పోటీ చేద్దామనుకున్నఆశావాహుల్లో కొందరికి అవకాశం రిజర్వేషన్ల కారణంగా రాకపోవడంతోనిరాశ చెందుతున్నారు. అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చిన గ్రామాల్లో ని పోటీదారులు సంతోషం కనబరుస్తున్నారు. షెడ్యూల్ వెలబడిందే తడవుగా తామున్న పార్టీలో ని ప్రముఖులను కలుస్తూ, పోటీలో ఉండేందుకు పావులు కదుపుతున్నారు. అందరికంటే ముందుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల్లో హడావుడి ప్రారంభమయ్యింది. గత కొంతకాలంగా స్తబ్దంగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మంగళవారం మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో కోహెడలోని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నివాసంలో పెద్ద ఎత్తున




సంబరాలు జరపకొన్నారు. కేకులు కట్ చేసి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఆయన దృష్టిలో పడేందుకు నాయకులు కార్యకర్తలు పోటీపడుతున్నట్లుగా కనిపించినది. పలువురు హనుమకొండలోని ఆయన స్వగృహం వెళ్లి అభినందనలు తెలిపి ఆయన దృష్టిలో పడే ప్రయత్నం చేసినట్లుగా భావిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు నాయకుల చుట్టూ తిరగడం అప్పుడే ప్రారంభమైంది.మండల స్థాయి నాయకుల ద్వారా జిల్లా స్థాయి నాయకులను కలిసి ఎలాగైనా టికెట్లు దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీలో సందడి జోరందుకున్నది. అధికార పక్షం నుండి రంగంలో ఉంటే గెలుపు అవకాశాలు అధికంగా ఉంటాయని నమ్మకంతో ఆ పార్టీ పక్షాన పోటీ చేసేందుకు అభ్యర్థులు ఎక్కువమంది ఉత్సాహం చెపుతున్నారు. ఆశావాహులందరూ తమ బలాబలాలను తమకు అనుకూలంగా ఉన్న సామాజిక వర్గాల ఓట్ల లెక్క వేసుకుంటూ ఎన్నికల్లో విజయాలపై అంచనాలు రూపొందించుకుంటూ పావులు కదుపుతున్నారు.

# ప్రగడ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ నాయకులు.

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 30**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లెకు చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ "చెర్ల మాణిక్య రావు మరణించగా, వారి భౌతిక కాయానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గుడిసె కొమురయ్య, ప్రభాకర్, మూలే కిశోర్,ప్రసాద్, ఐత వెంకటేశం, గుడిసె తిరుపతి తదితరులు.



# రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

● ఎన్నికల ప్రవర్తన నియమావళి, షెడ్యూల్ పై వివరణ

జనసముద్రం న్యూస్
కరీంనగర్,సెప్టెంబర్ 30




స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయని అన్నారు. మొదటి విడతలో హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (6మండలాలు) ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్,శంకరపట్నం, వీణవంక, సైదాపూర్ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రెండవ విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని (9 మండలాలు) చిగురుమామిడి, చొప్పదండి,గంగాధర, గన్నేరువరం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూర్, రామడుగు, తిమ్మాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. మూడవ విడతలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని మానకొండూర్ మండలం మినహా అన్ని మండలాలల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నాలుగో విడతలో హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు సహా మానకొండూర్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఉంటాయని అన్నారు. సర్పంచ్, వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి,ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఎస్. ఆర్. ఆర్ డిగ్రీ కళాశాల,అంబేద్కర్ స్టేడియం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం,నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరించారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్,జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిషేదిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 30
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సోమవారం 29 09 25 మధ్యాహ్నం మూడు గంటలకు చింతూరు నుండి హర్యానాకు %ఎ=33డీ%6330 కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బూర్గంపాడు ఎస్ ఐ ప్రసాద్ తన సిబ్బందితో మొరంపల్లి బంజర గ్రామం దగ్గర వాహన తనిఖీలు మొత్తం నలుగురిలో ఒక నిందితుణ్ణి పట్టుకొని అట్టి కారులో నుండి నిందితుని వద్ద నుండి 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కార్ ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టుకోవడం జరిగిందని పాల్వంచ సీఐ సతీష్ వివరాలను వెల్లడించారు పట్టుబడిన నిందితుడిపై కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ నకు తరలించడం జరిగింది స్వాధీన పరుచుకున్నవి 204.930 కిలోల గంజాయి విలువ రూ1,02,46,500/- మారుతికారు%ఎ= 33 డీ 6330 ఒక సెల్ ఫోన్ నిందితుల వివరాలు సంజీవ్ కుమార్ తండ్రి జయ భగవాన్ కార్ డ్రైవర్ కురుక్షేత్ర హర్యానా పరారీలో ఉన్న నిందితుల వివరాలు ప్రిన్స్ కుమార్ హర్యానా ప్రధాన్ కారా లఖన్ హంతాల్ ఉన్నారు

# కనకదుర్గమ్మ కరుణించమ్మ

దొనకొండ సెప్టెంబర్ 30 జన సముద్రం



మండల కేంద్రంలో స్థానిక విరాట్ నగర్ శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరి మహదేవి అమ్మవారు 9వ రోజు శ్రీ కనకదుర్గమ్మ గ దర్శనమిచ్చారు ఉదయం 7 గంటల నుండి గణపతి పూజ నవమస్థాపనము అభిషేకములు శ్రీ దుర్గా నామ అష్టోత్తర సహస్రనామావళి శ్రీ చక్ర అర్చన కుంకుమ పూజలు నిర్వహించి శ్రీ గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వాళ్లకు ప్రత్యేక అలంకరణ చేశారు మహా నైవేద్యం సమర్పించి మంగళహారతులు ఇచ్చారు భైరవానంద స్వామి మాట్లాడుతూ 10వ రోజు మహిషాసురుడి సంహారం జరిగిన రోజు మహిషాసుర మర్దినిగా దర్శనమిస్తుందని ఆయుధ పూజలు హోమాలు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు దొనకొండ మంచ మీనా కుమారి అమ్మవారి అలంకరణ కొరకు చీర సమర్పించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు అర్చకులు మని బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేయగా గొట్టమీదపల్లి వాస్తవ్యులు పిక్కిలి వీర భోగ వసంత రాయుడు పద్మజ దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు

# శ్రీ దుర్గా దేవి గా శ్రీ కుంకుళ్ళమ్మ

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ దసరా నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారు తొమ్మిదవ రోజు శ్రీ దుర్గా దేవి అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో కుంకుమ పూజ, చండీ హోమం నిర్వహించారు. దేవి తొమ్మిది రూపాలు మూడు కన్నులు, పదహారు చేతులతో షోడశభుజ దుర్గాదేవి మహిషిపై సవారై బంగారు వర్ణంతో వనదుర్గాదేవి రుద్రాంశంతో సింహవాహనంపై రుద్రాంశ దుర్గాదేవి శూలిని దుర్గాదేవి మణిమయ భూషణాలతో అలంకారముగా అష్టభుజ, అగ్ని వర్ణంతో అగ్నిదుర్గాదేవి జయదుర్గాదేవి సింహవాహనంతో విజయప్రదంగా వింధ్యావాసిని దుర్గాదేవి బంగారు పద్మంపై ఆశీనురాలు రిపుమారిణి దుర్గాదేవి ఎర్రవర్ణ భయంకర స్వరూపిణి విష్ణు దుర్గాదేవి చక్రశంఖాల ధారిణి, అభయముద్రలతో ప్రసన్నముగా ఈ తొమ్మిది రూపాలను ఆరాధించినవారికి సర్వాభీష్టాలు సిద్ధిస్తాయి. అని ప్రధాన అర్చకులు పుసులూరు భైరవ స్వామి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భవానీలు గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# 92 మంది కి రూ:72.00 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి

● నియోజకవర్గంలో ఇప్పటివరకు 5 కోట్ల 32 లక్షల రూపాయలు చెక్కులు పంపిణీ..

రాయచోటి జన సముద్రం న్యూస్
సెప్టెంబర్ 30





మంగళవారం ఉదయం పట్టణంలోనే మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 92 మంది లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం... రూ. 72,00,000/-విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి 5 కోట్ల 32 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత మంత్రి మండిపల్లి గారిది.. చెక్కులు పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి యోగక్షేమాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నాను. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

# అమ్మవార్లను దర్శించుకున్న మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.30)
జనసముద్రం న్యూస్



ఘట్కేసర్ మున్సిపల్ లో దసరా నవరాత్రుల సందర్భంగా మంగళవారం రోజున పలు వార్డులో ప్రతిష్టపన చేసిన అమ్మవార్లను దర్శించుకున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఘనంగా అమ్మవారి మండపలు ఏర్పాటు చేశారాని ప్రత్యేక భక్తి శ్రద్ధ లతో అమ్మవారిని పూజిస్తున్నారు అని అమ్మవారు దయ కరుణ అందరి పై చూపి ప్రజలకు మంచి జరగాలని కోరుకున్ననారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,సీనియర్ నాయకులు సారా శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,యుగేందర్,కడుపొల్ల రాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగూడుర్ జడ్పిటిసి టిక్కెట్ ఆశించి బంగ పడ్డ తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు

● కమ్మగాని కృష్ణమూర్తి

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్
సెప్టెంబర్ 30



మహాబూబాబాద్ జిల్లా చిన్నగూడుర్ జడ్పిటిసి టిక్కెట్ ఆశించి బంగ పడ్డ తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు కమ్మగాని కృష్ణమూర్తి 2018 కాంగ్రెస్ పార్టీ లో చురుకైన పాత్ర పోషించి డోర్నకల్ మానుకోట నియోజకవర్గ లో కాంగ్రెస్ అధికారం రావటానికి చురకైన పాత్ర పోషించాడు తెంగాణన ఉద్యమం లో అనేక కేసులు ఎదుర్కొని ఎన్నో త్యాగాలు చేసిననా రిజర్వేషన్ లో తీరని అన్యాయం జరిగిందని వాపోయాడు రిజర్వేషన్ విషయంలో బీసీ ల కు అన్యాయ జరిగిందని ఈ విషయం లో పునరాలోచించాలని కోరారు

# శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలకు బొక్క జైపాల్ రెడ్డికి ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.30)
జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంతం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన గోలి ప్రణీత పింగాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.30)
జనసముద్రం న్యూస్



బీబీనగర్ పట్టణంలోని తుల్జా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్,బీబీనగర్ మండల మాజీ ప్రజాప్రతినిధులు,పెద్దలు,తుల్జా భవాని ఉత్సవ నిర్వాహకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గారికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన జవ్వాజి మిత్రబృందం.

జన సముద్రం న్యూస్ మధిర...



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించండి: రేణుక చౌదరి మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు తెలంగాణ రాజకీయాలకు ఫైర్ బ్రాండ్ శ్రీమతి రేణుక చౌదరి గారికి విజయదశమి సందర్భంగా ఈరోజు హైదరాబాద్ వారి నివాసంలో ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మిత్ర బృందం విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ రేపు పల్లెల్లో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొని పోయి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులకు రేణుక చౌదరి సూచించారు. అనంతరం జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో రేణుక చౌదరి గారిని శాలువాతో సత్కరించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు గురుబ్రహ్మం దోర్నాల వెంకటరవి తదితరులు ఉన్నారు.

## మీ ఊరికి ప్యాకేజీ, వైసీపీ హయాంలో ఇప్పించకపోయామని, కూటమిని విమర్శించటం సిగ్గుచేటు.. ఉయిక రత్తయ్య.

**జనసముద్రంన్యూస్ తేది సెప్టెంబర్ 30**

అల్లూరి జిల్లా, చింతూరు డివిజన్ ( వైసీపీ)హయాంలో చింతరేగుపల్లి గ్రామానికి పోలవరం ప్యాకేజీ ఇప్పించాలేని సర్పంచ్ పిట్ట.రామారావు,కొట్టం జయరాజు కూటమి ప్రభుత్వం పై నిందలు మోపవద్దని .గతంలోవైసీపీ పాలనలో ఒక్క గ్రామానికి గని, ఒక్క ఎకరానికి గాని ఎందుకు ప్యాకెజి ఇవ్వలేదో వైసీపీ నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి ఉయిక రత్తయ్య తెలిపారు. నిత్యం రోజు వాట్సాప్ వీరులుగా రామారావు,జయరాజులు ఉండటం అలవాటని రత్తయ్య తెలిపారు. రోజు వీరిప్రకటనలు శబరినదిలో ఒకప్రకటన, శబరినది బయటొక ప్రకటన, కేంద్రం రాష్ట్ర. ప్రభుత్వాలబియ్యం ఇస్తూ తామే సొంత బియ్యము ఇచ్చినట్లు పోజులుకొడుతూ మళ్ళీ




కేంద్ర రాష్ట్ర. ప్రభుత్వాలను విమర్శంచటం తగదన్నారు. కూటమి ప్రభుత్వం చింతరేగుపల్లి, వడ్డిగూడెం,వి. ఆర్ పురం, ధర్మాతల్లా గూడెం, చొప్పల్లి, రామవరం, తో పాటు అన్నిగ్రామాలకు ప్యాకేజీ ఇవ్వటం చూసి మల్లి సర్పంచ్ గా గెలవలేమో అనేబాధతో మాట్లాడవద్దన్నారు. గతంలో నష్టపరిహారం పొందిన భూములకు 3,50,000 పోలవరం ప్యాకేజీ ఇస్తాము అని చెప్పి ఎందుకు ఇవ్వలేదు? సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.చితరేగుపల్లి గ్రామానికి కూటమి ప్రభుత్వం త్వరలో ప్యాకేజి ఇవ్వనుందని స్థానిక చర్పంచ్ గా ప్యాకేజి వస్తునందుకు హర్ష ని వ్యక్తం చేయకపోగా కూటమి ప్రభుత్వం పై నిందలు తగదుఅన్నారు. కూటమి ప్రభుత్వనికి చింతరేగుపల్లి గ్రామం లో మంచి పేరు రావటం జీర్నిచు కోలేక పోతున్నారని వైసీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానాలున్నారు. ఈ ఈ సమావేశంలో ఉయిక రత్తయ్య, ముత్యాల రాంబాబు, సొంది నాగేశ్వరావు ఉయిక శంకరయ్య, ఎం. దుర్గారావు, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి, ప్రైవేటు పరం చేయటం డా అంబేద్కర్ గారూ వ్రాసిన రాజ్యాంగానికి విరుద్ధం అని ఆయన విగ్రహానికి వినతిపత్రం వై యస్ ఆర్ పార్టీ యస్ సి సెల్ నాయకులు ఇచ్చారు గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం న్యూస్**

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణ కూటమి ప్రభుత్వం చేయటం డా అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి విరుద్ధం అని మచిలీపట్నం లక్ష్మీ టాకీస్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి వై యస్ ఆర్ పార్టీ యస్ సి సెల్. జిల్లాఅధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మెండ కిరణ్, నడకుదురూ రాజేంద్ర,గాడిల్లి డేవిడ్,మచిలీపట్నం వైస్ ఆర్ పార్టీ నాయకులు,బురగ రామారావుగారు,ఎగ్గొని గాంధీ తదితర నాయకుల ఆధ్వర్యంలో మచిలీపట్నం నగరంలో ర్యాలీ నిర్వహించి అనంతరం వినతి పత్రం ఇచ్చినట్లు గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు.ఆ వినతి పత్రంలో డా బి ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందే వైద్యం, విద్యాను,దూరం చేయడానికి ప్రైవేటు



పరం చేస్తున్నారని,ఆ విషయం ప్రజలకు తెలియ జేయడానికి రాష్ట్రంలో గతంలో జగన్ ప్రభుత్వం నిర్మించిన 17 మెడికల్ కాలేజీలుకట్టిన బిల్డింగులు, మరియు చదువుతున్నా విద్యార్థులను చూపించటానికి మా పార్టీ కార్యకర్తలు వెళితే కుటమిప్రభుత్వం రాష్ట్రంలో అన్ని చోట్ల పోలీసులతో లాటి ఛార్జీ చేయించారని, వెళ్ళనా అందరి మీద అక్రమ కేసులు పెట్టారని ఈ విషయం లో కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయించాలని వ్రాసినట్లు ఆమే తెలిపారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి లక్ష్మీపురం సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి నట్లు ఆమె తెలిపారు.వైఎస్సార్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటు పరం అయితే పేద ప్రజలకు వైద్యం భారమవుతుందని, విద్యార్థులు కూడా తీవ్రంగా నష్టపోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు అని ఆమె తెలిపారు.డా అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వమే వైద్య కళాశాలలను, ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారనీ ఆమే తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో దళిత సంఘల నాయకులు జక్కుల ఆనంద్ బాబు, యంద్రపాటి నాగేశ్వరరావు, నాగరాజు, కొక్కిలగడ్డ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు, అక్కడున్న ప్రజలకు శాశ్వత త్రాగు నీటి సమస్య పరిష్కారం

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రోజు ఉదయం చిన్నమండెం కస్బాలో కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థులు అక్కడున్న ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని నూతన బోర్ వేయించి,బోరుకు నూతన మోటార్ బిగించి నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



మాట్లాడుతూ.. ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్.

- **ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదానం ప్రారంభించిన ఎంపీ.**

**విజయవాడ, సెప్టెంబర్ 30 : జనసముద్రం న్యూస్**

విజయవాడ వన్ టౌన్ కాళేశ్వరరావు మార్కెట్లో శ్రీ సత్యనారాయణ స్వామి కూరగాయాల చిల్లర వర్తక సంఘం మరియు వర్తక సంఘాల ఐక్యత కమిటి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం కనకదుర్గాదేవి అలంకరణలో కొలువైన అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎంపీ కేశినేని శివనాథ్ కు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం గజమాలతో సత్కరించి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి మైలవరపు కృష్ణ, ఉపాధ్యక్షుడు ఆకుల రాజు, కోశాధికారి ఏ.గంగాధర్, పైడి కృష్ణ, ఎల్.అప్పారావు, ఎస్.తారక రామ్, మాత శివ, ఆకుల శ్రీను, అల్లం గణేష్, కోలా శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## కోలగుట్ల లో సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, సెప్టెంబర్ 30**



దేవి నవరాత్రులలో భాగంగా పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని కోలగుట్ల గ్రామంలో 8వ రోజు సరస్వతీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా పూజారి సూర్యనారాయణ శాస్త్రి అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి నైవేద్యం భక్తులకు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల సహాయ సహకారంతో జరిగింది.

## పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి,

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 30**



చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ లో వైఎస్ఆర్సిపి కార్యకర్త సరిపల్లి తిరుపతిరావుకు రు 1 లక్ష 18 వేల రూపాయల చెక్కు శాసనసభ్యులు వారి చేతుల మీదగా అందించడం జరిగింది. అనంతరం తిరుపతిరావు మాట్లాడుతూ నాకున్న కష్టాన్ని గుర్తించి వైసిపి కార్యకర్తనైనా కూడా మా యందు దయతో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇంత మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు, కాబట్టి ముఖ్యమంత్రి ఉప ముఖ్య మంత్రి వర్యులకు, మా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేసారున్నాను, కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటానని తెలియజేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం.. మంత్రి మండిపల్లి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30**



మంగళవారం రోజు మధ్యాహ్నం స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అర్జీలు మంత్రి కి సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది అధికారులు మరియు నాయకులు మంత్రి కి దృశ్యాలువా పుష్పగుచ్చములతో ఘనంగా సన్మానించారు...

## లక్కిరెడ్డిపల్లి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి మంత్రి మండిపల్లి రాక.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30**





సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన యనమల మదన మోహన్ రాష్ట్ర రవాణా,యువజన%డ% క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం నాడు లక్కిరెడ్డిపల్లెలోని పిజిఆర్ ఫంక్షన్‌లి హాల్ నందు బుధవారం నాడు జరిగే కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఉదయం 9 గంటలకు పాల్గొంటారని మండల తెలుగుదేశం ఇంచార్జ్ యనమల మదన్మోహన్ తెలియజేశారు ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామ నాయకులు,కార్యకర్తలతో మండలంలోని సమస్యలు, చేసిన అభివృద్ధి చేయవలసిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహిస్తున్నారని అందువలన మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నానని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో మదన్ మోహన్, రౌతు శివశంకర్ ,కావలి ఆంజనేయులు, మల్లీ, మన్సూద్, సునీల్,చింతకుంటపల్లి బాబు, రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తలార్లపల్లి గ్రామము లో ఎక్సైజ్ పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 30**





ఏలూరు కె.వి.ఎన్.ప్రభు కుమార్, మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం తలార్లపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , ఇస్లావతు మారోని అను మహిళ కు సంబంధించిన (100) లీటర్లు నాటు సారాయి తయారీకి పనికి వచ్చే పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , సదరు మహిళ ను అదుపులో తీసుకొని, ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

## పాశం చిన్న కోటిరెడ్డి కి పదివేలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల మండలం, సెప్టెంబర్ 30**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని పశర్లపాడు గ్రామానికి చెందిన పాశం చిన్న కోటిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు. అనంతరం ?10,000 ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దెందుకూరు శ్రీ సాయి బతుకమ్మ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో 25 వ సంవత్సర బతుకమ్మ ఉత్సవాలు





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 30 ,**

గత 25 సంవత్సరాల నుంచి దెందుకూరు గ్రామంలోని గుర్రం శ్రీకాంత్ గారి ఇంటిదగ్గర మహిళలందరూ బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

ఈ 25 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ముగ్గులు తిరిగినటువంటి భక్తులు ఆ సంవత్సరానికి అయ్యేటటువంటి ఖర్చులను భరించి తమ మొక్కులను తీర్చుకోవడం జరుగుతుంది.

ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రతి సంవత్సరం ప్రతి సంవత్సరం విజయవంతంగా జరుపుకుంటున్నారు.

ఈ సంవత్సరం 25వ సంవత్సరం కావున ఈ 25 సంవత్సరాలు ఈ ఉత్సవాల్లో పాల్గొని బతుకమ్మ అయ్యే ఖర్చును భరించిన వారికి కమిటీ వారి తరపునుంచి ప్రతి కుటుంబాన్ని సన్మానించుకోవడం జరిగింది కావున ఈ 25 సంవత్సరాలు విజయవంతంగాజరుపుకోవడానికిసహకరించినటువంటి గ్రామ పెద్దలు శ్రీ సాయి బతుకమ్మ ఉత్సవ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

# పల్నాడు జిల్లాలో యువ ప్రేమ జంట ఆత్మహత్య



**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, సెప్టెంబర్ 30**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గుంటూరులో తమ పెళ్లిని పెద్దలు అంగీకరించలేదనే మనస్తాపంతో ప్రేమ జంట రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . వివరాల్లోకి వెళితే.. పల్నాడు జిల్లా దమ్మాలపాడు కు చెందిన గోపి సెప్టెంబర్ 5న అత్తోటకు చెందిన లక్ష్మీ ప్రియాంకను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరి పెద్దలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినా అంగీకరించకపోవడంతో సెప్టెంబర్ 5న రైలు కిందపడి గోపి ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. ఆ బాధను తట్టుకోలేక మరుసటిరోజు(సెప్టెంబర్ 06 న) అదే ప్రాంతంలో లక్ష్మీ ప్రియాంక కూడా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనతో ఇరువురి కుటుంబాలలో విషాదం నెలకొంది.

# భక్తుల ఇబ్బంది గుర్తించి దేవస్థానం సూచిక ద్వారాలు ఏర్పాటు.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 30**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారిపై భీమడోలు మండలం పోలసానిపల్లి వద్ద రెండు సూచిక ద్వారాలను దేవస్థానం ఏర్పాటు చేసింది. చిన్న సూచిక బోర్డు వాహనదారులకు కనిపించక వాహనాల్లో వచ్చే భక్తులు ద్వారకాతిరుమలకు వెళ్లే మార్గం తెలియక ముందుకు వెళ్ళిపోతున్నారు. ఇది గమనించిన దేవస్థానం ఏలూరు నుండి ద్వారకా తిరుమల వైపు వచ్చే ఒకటి, రాజమండ్రి నుండి ద్వారకాతిరుమల వచ్చే వైపు మరొకటి సూచిక ద్వారాలను ఏర్పాటు చేశారు. దీనివల్ల ద్వారకాతిరుమల మార్గాన్ని సులభంగా గుర్తించే వీలుంటుందని, భక్తుల సేవార్థం అవసరం మేరకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం చేపడతామని ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. సూచిక ద్వారాలును ఏర్పాటు చేయడం వలన భక్తులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో గుంటుపల్లి గోపారం గ్రామ వన సర్క్షాశన్ సమితి సభ్యుల జీవనోపాధి అభివృద్ధి బి ఆర్థిక, ప్రణాళిక ప్రణాళిక మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 30 :**

ఖమ్మం అటవీ శాఖ పరిధిలోని మధిర రేంజ్‌లోని గుంటుపల్లి గ్రామ వన సర్క్షాశన్ సమితి సభ్యుల జీవనోపాధి మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఈ ప్రక్రియలో, వివిధ జీవనోపాధి యూనిట్లు మరియు పరికరాలు పంపిణీ చేయబడ్డాయి

**ముఖ్య వివరాలు**

లబ్ధిదారుల సంఖ్య: 234 మంది సభ్యులు
మొత్తం యూనిట్లు: 155

వితరణ చేయబడిన యంత్రాలు మరియు పరికరాలు
పవర్ టిల్లర్లు – 115 యూనిట్లు
రోటేవేటర్లు – 10 యూనిట్లు
ట్రాక్టర్ కల్టివేటర్లు – 11 యూనిట్లు
ఇతర జీవనోపాధి పరికరాలు – టెంట్ హౌస్, ఫోటో స్టూడియో, ఇనుప కేంద్రీకరణ యూనిట్లు, పేపర్ ప్లేట్ల యంత్రం, టైలరింగ్ యంత్రాలు, మినీ ఆయిల్ యంత్రం మొదలైనవి.

గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యలు

“అటవీ సంరక్షణ కమిటీలు అటవీ సంరక్షణలో మాత్రమే కాకుండా గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలను అందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పథకాలు సభ్య కుటుంబాల ఆర్థిక సాధికారతకు వీలు కల్పిస్తాయి. ప్రకృతి పరిరక్షణతో పాటు సమాజం యొక్క సమగ్ర అభివృద్ధికి అటవీ సంరక్షణ కమిటీలు దోహదపడుతున్నాయి.”

**జిల్లా అటవీ అధికారి, ఖమ్మం (డి యఫ్ హెచ్ ఓ)**

“అటవీ సంరక్షణ కమిటీల అభివృద్ధికి అటవీ శాఖ క్రమపద్ధతిలో పనిచేస్తోంది. ప్రతి సభ్యుడి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మా సిబ్బంది వివరణాత్మక ప్రణాళికలను రూపొందించారు మరియు గ్రామీణ యువత మరియు మహిళలకు జీవనోపాధి యూనిట్లను అందిస్తున్నారు.

ఈ పథకాలు గ్రామీణ యువత మరియు మహిళలకు స్వావలంబనను అందిస్తాయి మరియు అటవీ సంరక్షణలో మరింత భాగస్వామ్యాన్ని తెస్తాయి, ”అని ఆయన అన్నారు.

**ముఖ్య లక్షణాలు**

అటవీ ఆధారిత కుటుంబాల ఆర్థిక స్వావలంబన
వ్యవసాయం మరియు చిన్న వ్యాపారాలకు అవసరమైన పరికరాల పంపిణీ
అటవీ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ సమన్వయం
అటవీ శాఖ ప్రయత్నాల ఫలితంగా గ్రామీణ కుటుంబాల స్థిరమైన అభివృద్ధి

ఈ సందర్భంగా, అటవీ సంరక్షణ కమిటీ సభ్యులు అటవీ శాఖ మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

– జిల్లా అటవీ అధికారి, ఖమ్మం

# శ్రీ విజయదుర్గా దేవస్థానంలో శ్రీ కనకదుర్గ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.30.**

నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ కనకదుర్గాదేవి అలంకరణలో దర్శనమి చ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు... ఉత్సవాల 10వ రోజు బుధవారం శ్రీ మహిషాసుర మర్దనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీష తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

# ప్రధాన ప్రెస్ క్లబ్లో ఏఏ పత్రికలు, ఏ ఏ ఛానల్స్ ఉన్నాయి ప్రధాన ప్రెస్ క్లబ్ కమిటీని వివరాలు అడిగిన డిప్యూటీ సీఎం





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 30 ,**

ప్రెస్ క్లబ్ లో ఏ ఏ ప్రధాన పత్రికలు, ఏఏ చానల్స్ ఉన్నవో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు తెలిపిన ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి

ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ కి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువా కప్పి, బొకే ఇచ్చి ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్

**మధిర:** నియోజకవర్గ మధిర కేంద్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ప్రధాన పత్రికలు ప్రధాన ఛానల్ తో ఏర్పాటైన ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మధిర డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రెస్ క్లబ్ లో ఏ ఏ ఛానళ్ళు, ఏ ఏ పత్రికలు ఉన్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ కమిటీని అడిగారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని ఆయన అభినందించారు. అనంతరం ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు మురళి కోశాధికారి పళ్ళపోతు ప్రసాద్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి, దనిశెట్టిశెట్టిశ్రీనివాసరావు,మిరియాల శ్రీనివాసరావు, రావిరాల శశి కుమార్, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, రావూరి కృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శిలు వేములకొండ రాము, దుబాసి రాజేష్, ఎల్ రాజు, కంచి పోగు గణేష్ ప్రచార కార్యదర్శులు పబ్బతి జగదీష్, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, వేముల నవీన్, చల్లా శ్రీనివాసరెడ్డి, కటికల శ్యాము, తలారి రమేష్, కే కిషోర్ బాబు, కార్యవర్గ సభ్యులు కందుకూరు నరేష్, కోనా నరసింహారావు, గద్దల కళ్యాణ్, కోట రాకేష్, కోట వెంకట్, రామారావు ,ఇరుగు పుల్లారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతిదేవి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు



**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం సెప్టెంబర్ 30**

దేవీ నవరాత్రుల లో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారు 8వ రోజైన మంగళవారం సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి సాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# 25 లక్షల వ్యయంతో గొట్టిపాళ్ళ డొంక రోడ్డు నిర్మాణానికి శ్రీకారం భూమి పూజలో పాల్గొన్న టిడిపి నాయకులు



**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 30:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కూటమి ప్రభుత్వం మరో ప్రజా పనికి శ్రీకారం చుట్టింది. వెల్దుర్తి మండలం లోని గొట్టిపాళ్ళ గ్రామానికి వెళ్లే డొంక రోడ్డు నిర్మాణానికి 25 లక్షల వ్యయంతో భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా పాల్గొన్న మాజీ సర్పంచి కేసిరెడ్డి వెంకట్ రెడ్డి, టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి మరియు జూలకంటి చిరంజీవి రెడ్డి, కాయితి భాస్కర్ రెడ్డి, కే సిరెడ్డి హనిమిరెడ్డి తదితరులు పాల్గొని పనులను ప్రారంభించారు. ప్రజల రాకపోకలను సులభతరం చేసే ఈ డొంక రోడ్డు నిర్మాణం పూర్తి అయిన తరువాత స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# గన్నవరంలో భవానీలకు పులిహోర,మజ్జిగ పంపిణీ



**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం న్యూస్**

కృష్ణాజిల్లా, గన్నవరం పట్టణంలో జాతీయ ప్రధాన రహదారి పక్కన నివాసం ఉంటున్న పైడి పవన్ బాబు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం భవానీ దీక్షాపరులకు, భక్తులకు పులిహోర, మజ్జిగ ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గన్నవరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు దండమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ., రాష్ట్రంలోని నలుమూలల, ఎక్కడెక్కడ నుంచో ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి దీక్ష పూనుకొని,కాలినడకన ప్రయాణించి అమ్మవారి మొక్కులు చెల్లించే భక్తులకు దాహార్తిని తీర్చడం చాలా తృప్తిగా ఉందని, రానున్న రోజుల్లో అమ్మవారి దయ ఉంటే ఈ కార్యక్రమాన్ని ఇంకా ఘనంగా,భక్తితో నెరవేరుస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎలక్ట్రీషియన్ తిరుక్కవళ్ళూర్ హరికృష్ణ, భవానీ దీక్షాపరులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్యం భరత నాట్య నృత్యకారిణి మోక్షిత



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 30,**

పురాతన నాట్య శాస్త్రం తో శాస్త్రీయ నృత్య విధానం తో భరతనాట్య భంగిమలలో తీర్చిదిద్దబడ్డ కళలో మధిర వేమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అనూష దంపతుల కుమార్తె అయిన నృత్యకారిణి మోక్షిత చేసిన భరతనాట్యం అందర్నీ అబ్బురపరిచింది. మధిర సుందరయ్యనగర్ లో పలువరి ప్రశంసలు అందుకుంది

# ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామంలో విద్యుత్ షాక్



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 29,**

నందిగామ నుంచి కంచికచర్లకు వెళ్తున్న 33 కె.వి వైరల్ ప్రమాదవశాత్తు తగలటం వలన కీసర గ్రామంలో నాగరత్నం ఇంటి వద్ద చెక్క సెంట్రింగ్ పని చేస్తున్న సమయంలో ఇంటిపై ఉన్న 33 కె.వి లైన్ ప్రమాదవశాత్తు తగలడం వల్ల ఈ ప్రమాదం జరిగింది

ఈ వ్యక్తి మధిర మండలం మాటూరు గ్రామం వాసి ప్రమాదం జరిగిన వెంటనే మెరుగైన వైద్యం కొరకు కీసర టోల్ ప్లాజా అంబులెన్స్ లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం మదిర ఐ కేర్ హాస్పిటల్ కి తరలించారు

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com


జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..
సంప్రదించండి..
9494184136